వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 44 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని రూపొందిస్తాం




# వైఎస్ఆర్ కలను నిజం చేస్తాం

- ప్రాణహిత ప్రాజెక్టును చేపడతాం
- ఎస్ఎల్బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తాం
- సుభాష్ పాలేకర్‌కు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మెమోరియల్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కన్న కలలను నిజం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టి రంగారెడ్డి జిల్లా వరకు గోదావరి నీళ్లిస్తామనీ, ఎస్ఎల్బీసీ టన్నెల్‌ను పూర్తి చేసి నల్లగొండ జిల్లాలో 3.60 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చి, ఫ్లోరోసిస్‌ను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. వైఎస్ఆర్ చివరి కోరిక రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు అందరం కలిసికట్టుగా ముందుకెళ్తామని ప్రకటించారు. సుభాష్ పాలేకర్ చేసిన సూచనను స్వీకరిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఒక విధానాన్ని రూపొందిస్తామని మాటిచ్చారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఎమెస్కో విజరు కుమార్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల, సీడబ్ల్యూసీ సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహకులు సుభాష్ పాలేకర్‌కు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మెమెరియల్ అవార్డుతో పాటు రూ.25 లక్షల నగదు ప్రోత్సహకాన్ని అందజేశారు.ప్రకృతి వ్యవసాయం చేస్తున్న డాక్టర్ సి.సుధ, డాక్టర్ సి.నాగేశ్వరరావు దంపతులను సన్మానించి అవార్డును అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను, రైతులను ఆదుకోవడంలో వైఎస్సార్ తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఫీజు రీఇంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్ తదితర పథకాలు భవిష్యత్తులో ఎవరూ సీఎం అయినా కూడా మార్చలేనంతగా ప్రజల కోసం ప్రవేశపెట్టినవని తెలిపారు. వైఎస్సాఆర్ ఆలోచనలతో కొనసాగుతున్న తమ ప్రభుత్వం ఆ పథకాలను మరింత మెరుగ్గా అమలు చేస్తున్నదని వివరించారు. వ్యవసాయాన్ని పండుగలా చేస్తానన్న వైఎస్సాఆర్ తీసుకున్న నిర్ణయాలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని తెలిపారు. ఉచిత కరెంట్ మొదలు అనేక పథకాల గురించి వైఎస్ చెప్పినప్పుడు సాధ్యం కాదన్న వారి సంఖ్య ఎక్కువగా ఉందనీ, అయితే వాటిని వైఎస్ఆర్ అమలు చేసి చూపించారని గుర్తుచేశారు. కేంద్రం సహకరించకపోవడంతో రాష్ట్రంలో రైతులు యూరియా సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలేకర్ చేసిన సూచన బాగుందనీ, సేంద్రీయ వ్యవసాయం దిశగా అడుగులు వేస్తామన్నారు. తనకు రాజకీయాల పట్ల మంచి అభిప్రాయం కలగడంలో ముఖ్యమంత్రిగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి నాడు చట్టసభలో సమాధానమిచ్చిన తీరు కూడా కారణమన్నారు. ఈ తరంలో వైఎస్సాఆర్–కేవీపీ వంటి మిత్రులు ఉండరని కొనియాడారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆలోచనను, కాంగ్రెస్ భావజాలాన్ని రేవంత్ సర్కార్ అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రజల కోసం అనేక మంచి నిర్ణయాలను వైఎస్సాఆర్ తీసుకున్నారని చెప్పారు. అందరం కలిసి ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. భూపీందర్ సింగ్ హుడా మాట్లాడుతూ కె.ఎల్.రావు సమాధిని పునరుద్ధరించి బాగు చేయాలని సీఎం రేవంత రెడ్డిని కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రావడంలో దివంగత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డితో పాటు తన పాత్ర కూడా ఉందని తెలిపారు. మానవ సంబంధాలు నెరపడంలో వైఎస్సాఆర్‌కు సాటి లేదని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వైఎస్సాఆర్ చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నామని తెలిపారు.

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 44 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

## సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

**పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**

- సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ




న్యూఢిల్లీ,
ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు

-మిగతా 3 లో

## భారత్ ఉండాల్సింది అమెరికాతో.

- పుతిన్, జిన్‌పింగ్‌తో మోదీ భేటీ సిగ్గుచేటు
- ట్రంప్ సలహాదారు



న్యూఢిల్లీ,
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవర్రో మరోసారి భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్-రష్యా మధ్య వాణిజ్య సంబంధాలపై తీవ్ర విమర్శలు చేశారు. సాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ కావడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇద్దరు నియంతలతో మోదీ భేటీ సిగ్గు చేటు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వాషింగ్టన్‌లో

-మిగతా 3 లో






# ఉచిత విద్యుత్ అంటేనే వైఎస్



**వైఎస్ బాటలోనే తానూ ముందుకు వెళుతున్నా**

**ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే**

- ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి
- వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం
- వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం రేంవత్
- సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలు చేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు

-మిగతా 3 లో

## తల్లినిల దూషిస్తారని అనుకోలేదు

- రాహుల్ తదితరుల వ్యాఖ్యలపై మోడీ ఆవేదన



న్యూఢిల్లీ,
బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో కొంతమంది ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. చనిపోయిన తన తల్లిని కాంగ్రెస్-ఆర్జేడీ ఈ విధంగా దూషిస్తారని ఊహించలేదని అన్నారు. ఈ అవమానం తన తల్లికి మాత్రమే కాదు. బీహార్ తల్లులు, కుమార్తెలకు కూడా అవమానమని వ్యాఖ్యానించారు. మంగళవారం బీహార్ రాజ్య జీవిక నిధి సాఖ్ సహకారి సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా చేసిన ప్రసంగంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ సుమారు 20 లక్షల మంది మహిళలతో

-మిగతా 3 లో




## కవితది వారి కుటుంబ సమస్య

- ఆస్తుల పంపకంలో వచ్చిన తగాదాలు
- ఆమె సస్పెన్షన్‌పై మేం స్పందించబోం
- కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుల విమర్శలు

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు- గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా

-మిగతా 3 లో



## ఎలాంటి చర్యలు తీసుకోవొద్దు

- కాళేశ్వరం నివేదికపై సీబీఐ విచారణకు హైకోర్టు బ్రేక్
- కేసీఆర్, హరీష్ రావులకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్
కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. పీసీ ఘోష్ కమిషన్ ఆధారంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవొద్దు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 7వ తేదీన ప్రధాన

-మిగతా 3 లో

## బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్




**బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం**

- హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్
- అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి

-మిగతా 3 లో

## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

- సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ
- 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు




హైదరాబాద్
రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్టానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు.

-మిగతా 3 లో

## అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

- వరుసగా రెండోసారి కంపనలతో భారీ నష్టం
- సుమారు 1400మందికి పైగా మృత్యువాత



కాబూల్,
ఆఫ్ఘానిస్థాన్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. దీంతో 1400 మందికి పైగా మరణించినట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంప తీవ్రత 5.2 గా నమోదు అయిందని పేర్కొంది. భూకంప కేంద్రాన్ని సైతం గుర్తించినట్లు- తెలిపింది. నంగర్హర్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్య ప్రాంతంలో 34 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం సంభవించిందని వివరించింది. పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలోని

-మిగతా 3 లో

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు**



హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని

-మిగతా 3 లో

# ఉత్తరాఖండ్‌కు రెడ్ అలర్ట్..

### 10 జిల్లాల్లో పాఠశాలలు మూసివేత



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్ తదితర రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు వాగులు, వంకలు, నదులు ప్రమాదకరస్థాయిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము కశ్మీర్ రాష్ట్రాల్లో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఉత్తరాఖండ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ అలర్ట్ ఇచ్చింది. ఐఎండీ అలర్ట్‌తో అధికారులు అప్రమత్తమయ్యారు. అనేక జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు రాష్ట్రానికి రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఐఎండీ హెచ్చరికలతో అప్రమత్తమైన అధికారులు ముందు జాగ్రత్త చర్యగా పలు జిల్లాల్లోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. క్లౌడ్‌బరస్ట్‌లు, ఆకస్మిక వరదల దృష్ట్యా పౌరి గర్వాల్, ఉత్తరకాశి, చమోలి, రుద్రప్రయాగ్, నైనిటాల్, ఉధమ్‌సింగ్ నగర్, అల్మోరా, చంపావత్, పిథోరగఢ్, బాగేశ్వర్ జిల్లాల్లోని 12వ తరగతి వరకు ఉన్న అన్ని పాఠశాలలకు మంగళవారం సెలవు ప్రకటించారు. భారీ వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. అనేక చోట్ల రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. కొండచరియలు విరిగిపడటంతో అనేక రోడ్లు బ్లాక్ అయ్యాయి. కాంచన్ గంగా, భనేర్పాని, కామెడ, థానా ధరాలి ప్రాంతంలోని అనేక మార్గాలను మూసివేసినట్లు చమోలి పోలీసులు తెలిపారు. మరోవైపు పరిస్థితి ప్రమాదకరంగానే ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

## మణిపూర్‌లో పర్యటించనున్న ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 13వ తేదీన మణిపూర్‌లో పర్యటించే అవకాశాలు ఉన్నాయి. తొలుత ఆయన మిజోరంలో పర్యటిస్తారని ఐజ్వాల్‌లోని అధికారులు వెల్లడించారు. బైరాబి–సైరంగ్ రైల్వే లైన్‌ను ప్రారంభించేందుకు ఆయన మిజోరం వెళ్తారు. 2023 మే నెలలో రెండు వర్గాల మధ్య మణిపూర్‌లో ఘర్షణ తలెత్తిన విషయం తెలిసిందే. విధ్వంసకరంగా మారిన ఆ ఘర్షణ నేపథ్యంలో ప్రధాని మోదీపై తీవ్ర విమర్శలు వచ్చాయి. మణిపూర్‌కు ఎందుకు వెళ్లడం లేదని విపక్షాలు ప్రశ్నించాయి.అయితే తాజా సమాచారం ప్రకారం .. మజోరం, మణిపూర్ రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటించే అవకాశాలు ఉన్నట్లు ఐజ్వాల్ అధికారుల ద్వారా తెలుస్తోంది. కానీ ప్రధాని మోదీ పర్యటనకు చెందిన తుది షెడ్యూల్ ఇంకా రిలీజ్ కాలేదన్నారు. ఇంపాల్‌లో ఉన్న అధికారులు మాత్రం మోదీ టూరు గురించి ఎటువంటి కన్ఫర్మేషన్ ఇవ్వలేదు. మిజోరం చీఫ్ సెక్రటరీ ఖిల్లి రామ్ మీనా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ రాక కోసం భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. సెక్యూర్టీ, ట్రాఫిక్ మేనేజ్మెంట్, రిసెప్షన్, స్ట్రీట్ డెకరేషన్ లాంటి అంశాలపై చర్చించారు. ఐజ్వాల్ సమీపంలోని లామౌల్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నది.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న యాక్ట్ ఈస్ట్ పాలసీలో భాగంగా 51.38 కిలోమీటర్ల పొడువైన రైల్వే లైన్‌ను నిర్మించారు. ఈశాన్య రాష్ట్రాల్లో కనెక్టివిటీ పెంచేందుకు ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. అస్సాంలోని సిల్చార్ పట్టణం నుంచి కొత్త రైల్వే లైన్‌కు ఐజ్వాల్‌తో లింక్ అవుతుంది.

## రైల్వే ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

### ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.కోటి ప్రమాద బీమా



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
రైల్వే ఉద్యోగులకు భారతీయ రైల్వేస్ శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు, వారి కుటుంబాలకు భారీ మొత్తంలో బీమా రక్షణ కల్పించింది. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విషయాన్ని రైల్వే మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమక్షంలో దీనికి సంబంధించిన ఒప్పందం కుదిరినట్లు తెలిపింది.రైల్వే మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఎస్‌బీఐలో శాలరీ అకౌంట్ ఉన్న ఉద్యోగులు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.కోటి ప్రమాద బీమా కవరేజీని పొందనున్నారు. అంతేకాదు ఎస్‌బీఐ శాలరీ ఖాతాలు కలిగిన రైల్వే ఉద్యోగులు రూ. 10 లక్షల సహజ మరణ బీమాకు కూడా అర్హులే. ఎటువంటి ప్రీమియం చెల్లింపులు లేదా వైద్య పరీక్షలు లేకుండా ఈ బీమా రైల్వే ఉద్యోగులకు వర్తిస్తుందని రైల్వే మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. రైల్వేలో దాదాపు ఏడు లక్షల మంది ఉద్యోగులకు జీతాలు ఎస్‌బీఐ ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. వారందరికీ ఈ బీమా ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. ఈ అవగాహన ఒప్పందం రూ.కోటి ప్రమాద బీమా కవర్‌తోపాటు పలు బీమా రక్షణలను కూడా అందిస్తుంది. వీటిలో రూ.1.60 కోట్ల విమాన ప్రమాద మరణ కవరేజీ మొదలైనవి ఉన్నాయి. భారతీయ రైల్వేలకు వెన్నెముకగా ఉన్న శ్రామిక శక్తికి మద్దతు ఇచ్చేందుకే ఈ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## వరద బాధితురాలి ఆవేదన విని కంటతడి పెట్టిన పంజాబ్ సీఎం..



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
పంజాబ్ సీఎం భగవంత్ మాన్ భావోద్వేగానికి లోనయ్యారు. మంగళవారం పంజాబ్ రాష్ట్రం ఫిరోజ్‌పూర్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను భగవంత్ మాన్ సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో వరదలవల్ల ప్రభావితమైన బాధితులను పరామర్శించారు. వారి బాధలను ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా ఓ బాధితురాలు వెలిబుచ్చిన ఆవేదన విని ఆయన దుఃఖాన్ని ఆపుకోలేకపోయారు. ఒక్కసారిగా ఏడ్చేశారు. అందరికీ అండగా ఉంటానని, ఎవరూ ఆందోళన చెందవద్దని ఏడుస్తూనే ఆమెకు ధైర్యం చెప్పారు.అనంతరం భగవంత్ మాన్ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో ఎప్పుడూ సంక్షోభంలో ఉన్నా ఆ సంక్షోభం నుంచి బయటపడేవరకు పంజాబ్ అండగా ఉందని, ఇప్పుడు పంజాబ్ సంక్షోభంలో ఉన్నదని, యావత్ భారతదేశం పంజాబ్‌కు అండగా నిలుస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా తనతో ఫోన్‌లో మాట్లాడారని, రాష్ట్రంలో వరద పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారని ఆయన చెప్పారు.రాష్ట్రంలో వరదల బీభత్సం ఇంకా ఆగలేదని భగవంత్ మాన్ తెలిపారు. ఇంకా పలు ప్రాంతాలను వరదలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని అన్నారు. పంజాబ్‌ను 1888లో భారీ వరదలు ముంచెత్తాయని, ప్రస్తుతం వరద పరిస్థితి అంతకంటే దారుణంగా ఉన్నదని చెప్పారు.

# ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన పట్టణం చికాగో..


### ట్రంప్ వ్యాఖ్యలకు కారణమిదే..!



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
అమెరికాలోని కాల్పుల ఘటనపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘాటుగా స్పందించారు. 54 మందిపై కాల్పులు జరిగిన చికాగో నగరాన్ని 'ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన పట్టణం'గా ట్రంప్ పేర్కొన్నారు. హింసాత్మకంగా మారిన లేబర్ డే వీకెండ్‌లో ఏడుగురి మరణించగా చాలామంది గాయపడ్డారు. ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకున్న ట్రంప్ నగరంలో నేర ప్రవృత్తి పెరగడంపై ఇల్లినాయిస్ గవర్నర్ జేబీ ప్రిట్జ్‌కర్స్‌పై మండిపడ్డారు.'ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన పట్టణం చికాగో. హత్యలకు రాజధాని కూడా ఈ నగరం. ఈ పరిస్థితుల్లో ఇల్లినాయిస్ గవర్నర్ ప్రిట్జ్‌కర్‌కు మా సాయం ఎంతో అవసరం. ఈ విషయం ఆయనకు ఇంకా తెలియదు. నగరంలో పెరుగుతున్న నేర ప్రవృత్తికి నేను త్వరగా అంతం చేస్తాను. వాషింగ్టన్ డీసీలో చేసినట్టే ఇక్కడా కఠిన చర్యలు తీసుకుంటాను. త్వరలోనే అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తాను' అని ట్రుత్‌లో పోస్ట్‌లో ట్రంప్ వెల్లడించారు.పోలీసుల కథనం ప్రకారం.. చికాగో చుట్టుపక్కల ప్రాంతాల్లో పలు చోట్ల కాల్పులు జరిగాయి. బ్రోంజెవిల్లాలో జరిగిన కాల్పుల్లో ఏడుగురు గాయపడ్డారు. శుక్రవారం రాత్రి నుంచి సోమవారం మధ్యాహ్నం వరకూ 32 చోట్ల షూటింగ్స్ నమోదయ్యాయి. దాంతో, స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఒక 17 ఏళ్ల అమ్మాయి తన ఇంట్లోనే చిక్కుకుపోయింది. చికాగోలో వరుసగా మూడోవారం కాల్పులు జరిగాయి. దాంతో, ట్రంప్.. రాష్ట్ర అధికారులు మధ్య మరోసారి ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. చికాగోలో ఫెడరల్ ఏజెంట్స్, జాతీయ భద్రతా దళాలను మోహరిస్తానని అధ్యక్షుడు చేసిన హెచ్చరికల్ని గవర్నర్ ప్రిట్జ్‌కర్ ఖండించారు. అలాంటి చర్యలు చట్టపరమైనవి కావని.. అమెరికన్లు ఏమాత్రం సహించరని ఆయన విమర్శించారు.

# నీటిని టబ్స్‌లో నిల్వ చేసుకోండి..


### వరదల పరిష్కారానికి పాక్ మంత్రి వింత సలహా



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
దాయాది దేశం పాకిస్థాన్ కు చెందిన నేతల తీరు ఎప్పుడూ విచిత్రంగానే ఉంటుంది. ప్రస్తుతం పాక్‌ను భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్న విషయం తెలిసిందే. రుతుపవనాల ప్రారంభం నుంచి కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు వరదలు సంభవించి భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. అనేక నదులు ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయి. ప్రధాన నగరాలతోపాటూ అనేక ప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోయింది. ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి.ఈ నేపథ్యంలో దేశంలో వరద పరిస్థితిని పరిష్కరించేందుకు పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఓ వింత సలహా ఇచ్చారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు వరద నీటిని వృథాగా పోనీకుండా కంటైనర్లలో నిల్వ చేయాలని వ్యాఖ్యానించారు. ఈ వరదలను వరంగా భావించాలని సూచించారు. ఓ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడుతూ.. 'నీటిని కాలువల్లోకి వదిలేస్తున్నాము. ప్రజలు వరద నీటిని వృథాగా పోనీకూడదు. ఈ వరదలను ఓ వరంగా భావించి నీటిని ఇళ్లలోని టబ్‌లు, కంటైనర్లలో నిల్వ చేసుకోవాలి' అంటూ సలహా ఇచ్చారు. ప్రస్తుతం ఆసిఫ్ వ్యాఖ్యలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. జూన్ 26న పాక్‌లో రుతుపవనాలు మొదలయ్యాయి. అప్పటి నుంచి వర్షాలు దంచికొడుతున్నాయి. పాక్ పంజాబ్ ప్రావిన్స్ అంతటా దాదాపు 2.4 మిలియన్లకు పైగా ప్రజలు ప్రభావితమయ్యారు. వెయ్యికిపైగా గ్రామాలు నీట మునిగాయి. ఈ వర్షాలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. జూన్ 26 నుంచి ఆగస్టు 31 వరకూ దేశ వ్యాప్తంగా దాదాపు 854 మంది ప్రాణాలు కోల్పోయారు. 1,100 మంది గాయపడ్డారు. అనేక మంది గల్లంతయ్యారు. అత్యధికంగా తూర్పు పంజాబ్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైంది. ఆ తర్వాత ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్, సింధ్ ప్రావిన్స్, బలూచిస్థాన్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమయ్యాయి.

# 17 ఏళ్ల కుర్రాడితో పిల్లల తల్లి పరార్..

### ఆపై 600 కి.మీ. ప్రయాణం..



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
ఓ వివాహిత 17 ఏళ్ల కుర్రాడిపై మనసు పారేసుకుంది. ఇంకేముంది.. తన భర్తను వదిలేసి పిల్లలతో కలిసి ఆ కుర్రాడితో పరారైంది సదరు మహిళ. ఈ ఘటన కేరళలోని అలప్పుజాలో చోటు చేసుకుంది.కేరళలోని అలప్పుజాకు చెందిన 27 ఏండ్ల మహిళకు కొన్నేండ్ల క్రితం పెళ్లైంది. ఈమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే కొద్ది కాలం క్రితం ఆమెకు 17 ఏండ్ల బాలుడితో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఆ బాలుడిపై ఆమె మనసు పారేసుకుంది. దీంతో ఆ బాలుడికి మాయమాటలు చెప్పి రెండు వారాల క్రితం అలప్పుజా నుంచి 600 కిలోమీటర్లు ప్రయాణించి కర్ణాటకలోని కొల్లూరుకు చేరుకుంది. ఇక బాలుడు కనిపించడం లేదని అతని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివాహిత మొబైల్ వినియోగించకపోవడంతో.. ఆమె ఎక్కడుందనే విషయాన్ని పోలీసులు కనుగొలేకపోయారు. అయితే పరారైన 12 రోజుల తర్వాత తాము బెంగళూరులో ఉన్నామని బంధువులకు మహిళ సందేశం పంపింది. దీంతో పోలీసులు ఆమె ఆచూకీని తెలుసుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా, తనకు భర్త ఇష్టం లేదని తేల్చిచెప్పింది. ఈ యువకుడితోనే ఉంటానని, పిల్లలు కూడా తన వద్దే ఉంటారని పోలీసులకు తెలిపింది. అయితే ఆ అబ్బాయిని బలవంతంగా తన వెంట తీసుకొచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. మొత్తానికి వీరిద్దరిని సోమవారం అలప్పుజాకు తీసుకొచ్చారు. మహిళపై పోక్సో కేసు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. బాలుడిని అతని తల్లిదండ్రులకు అప్పగించారు. అలప్పుజా నుంచి బెంగళూరుకు వచ్చిన తర్వాత బాలుడిని లైంగికంగా ప్రేరేపించిందా..? లేదా..? అన్నది తేలాల్సి ఉందన్నారు పోలీసులు.

## భారత్ ఉండాల్సింది అమెరికాతో.

(మొదటి తరువాయి)

జరిగిన మీడియా సమావేశంలో నవర్రో మాట్లాడుతూ.. 'భారత ప్రధాని మోదీ.. పుతిన్, జిన్‌పింగ్‌లతో కలిసి ఉండటం సిగ్గుచేటు. ఆయన ఏమి ఆలోచిస్తున్నారో అర్థం కావడం లేదు. భారత్ కలిసి ఉండాల్సింది అమెరికాతో.. రష్యాతో కాదు' అని వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

## తల్లినిల దూషిస్తారని అనుకోలేదు

(మొదటి తరువాయి)

మాట్లాడారు. ఈ సందర్భంగా కొన్నాళ్ల క్రితం బీహార్‌లో ఆర్జేడీ–కాంగ్రెస్ రాజకీయ కార్యక్రమంలో కొందరు నేతలు తన తల్లి హీరాబెన్‌ను అవమానకరంగా దూషించారని ప్రస్తావించారు. రాజకీయ వేదికలపై చనిపోయిన తన తల్లిని లాగడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

## కవితది వారి కుటుంబ సమస్య

(మొదటి తరువాయి)




ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్‌ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎలాంటి చర్యలు తీసుకోవొద్దు

(మొదటి తరువాయి)

పిటిషన్ విచారణ ఉన్నందున దసరా సెలవుల అనంతరం తదుపరి విచారణ ఉంటుందని హైకోర్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. అప్పటి వరకు కమిషన్ ఆధారంగా కేసీఆర్, హరీష్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవొద్దని ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చిన తెలంగాణ హైకోర్టు.

## అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

(మొదటి తరువాయి)

మారుమూల పర్వత ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 6.0 తీవ్రతతో భూకంప సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 800 మందికి పైగా మరణించారు. ఈ భూకంపం ఘటన చోటు- చేసుకున్న కేవలం రెండు రోజులకే మళ్లీ తాజాగా భూకంపం సంభవించింది. అయితే మంగళవారం సంభవించిన భూకంపం అనంతరం వరుసగా ఐదు ప్రకంపనలు సంభవించాయి. దీంతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. అలాగే వేలాది మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం సైతం భారీగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్.. ప్రపంచంలోనే అత్యంత పేద దేశాలలో ఒకటి. అలాంటి ఆ దేశాన్ని 2021లో తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ దేశానికి అంతర్జాతీయ సహాయం అందడం క్రమంగా తగ్గిపోయింది. అంతేకాకుండా.. ఆ దేశాన్ని ప్రకృతి విపత్తులు సైతం చుట్టు- ముడుతున్నాయి.మంగళవారం సంభవించిన భూకంపంపై తాలిబన్ల ప్రధాన ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ.. కునార్ ప్రావిన్స్ ఒక్క ప్రాంతంలోనే 1,411 మంది మరణించారని తెలిపారు. అలాగే దాదాపు 3 వేలకుపైగా ప్రజలు గాయపడ్డారని వివరించారు. ఇక పొరుగునున్న నంగర్హార్‌లో మృతులతోపాటు- గాయపడిన వారు సంఖ్య భారీగా ఉంటు-ందన్నారు. వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

(మొదటి తరువాయి)

సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

(మొదటి తరువాయి)

వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు–, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్–కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ప్రభుత్వ పరంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, నేను ఇప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి మాట్లాడను. కానీ వైఎస్సార్ కలలుగన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఆయన ఆలోచన ప్రకారమే నిర్మించి తీరుతాం. దాన్ని గత పాలకులు మార్చారు, మేము దాన్ని సరిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

# సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

(మొదటి తరువాయి)

ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ- పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదన్నారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్–ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32–బిట్ ప్రాసెసర్‌తోపాటు- 4 -టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. వాహక నౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసేలా దీనిని రూపొందించినట్లు- తెలిపారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు- తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్–జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్

(మొదటి తరువాయి)

నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్దమయ్యారని తెలుస్తోంది.

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

(మొదటి తరువాయి)

ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు–వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీ–వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు–వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# సంపాదకీయం

## షాంఘై సదస్సులో దౌత్య విజయం !



షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్దావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్ని ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్ష్యంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు– పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది.ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఓ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చునిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఓ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఓ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు.ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్‌ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది. మిగతా దేశాలు కలిసి నడిస్తే నీ పెత్తనం సాగదన్న హెచ్చరికను తెలిపారు. అందుకే ట్రంప్ వ్యతిరేకులు దీనిని అప్పుడే ప్రస్తావిస్తూ రావడం గమనార్హ

# హిమానీ నదాలతో పొంచివున్న పెనుముప్పు

### కేంద్ర జల సంఘం హెచ్చరిక



**న్యూఢిల్లీ –ప్రజా స్వేచ్ఛ**

హిమానీనద సరస్సులు ఆందోళనకర రీతిలో విస్తరిస్తున్నాయని, వీటిపై కచ్చితమైన పర్యవేక్షణ అవసరమని కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) హెచ్చరించింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. భారత్ పరిధిలో 400లకు పైగా సరస్సులు ఇటువంటి ముప్పు అంచున ఉన్నాయని తాజా మానిటరింగ్ రిపోర్టులో సిడబ్ల్యుసి వెల్లడించింది. లఢాఖ్, జమ్ముకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఈ సరస్సులు.. ఆకస్మిక, విధ్వంసం సష్టించే వరదలకు కారణమయ్యే ప్రమాదం ఉందని తెలిపింది. అందుకే వీటిపై పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని హెచ్చరించింది. గ్లేసియల్ లేక్ అట్లాస్ 2023 ప్రకారం భారత్ పరిధిలో ఉన్న 681 హిమానీనద సరస్సుల్లో 432 సరస్సుల విస్తీర్ణం ఇటీవల పెరిగింది. వీటి విస్తీర్ణం 2011లో 1917 హెక్టార్లుగా ఉండగా.. ప్రస్తుతం 2508 హెక్టార్లకు పెరిగింది. దీంతో దాదాపు 30 శాతం పెరిగినట్లు సిడబ్ల్యుసి నివేదిక వెల్లడించింది. విస్తరిస్తున్న సరస్సులు అరుణాచల్ ప్రదేశ్‌లో అత్యధికంగా ఉన్నాయని (197), ఆ తర్వాత లద్దాఖ్ (120), జమ్మూ కశ్మీర్ (57), సిక్కిం (47), హిమాచల్ ప్రదేశ్ (6), ఉత్తరాఖండ్ (5)లలో ఉన్నాయని తెలిపింది. మొత్తంగా హిమాలయ ప్రాంతంలో 1435 హిమానీనద సరస్సులు, నీటి వనరులు విస్తరించాయని పేర్కొంది. వీటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ అవసరంతోపాటు ఉపగ్రహ ఆధారిత అలర్ట్‌లు, లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగానే అప్రమత్తం చేసే వ్యవస్థల ఏర్పాటు, తక్షణ సంసిద్ధత అవసరమని సిడబ్ల్యుసి పేర్కొంది. కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ, ఎన్‌డిఎంఎ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థలతోపాటు పొరుగు దేశాలైన నేపాల్, భూటాన్, చైనాలతోనూ సమన్వయపరచుకోవాలని కూడా సూచించింది.

# చిన్నబోతున్న చంద్రుడు!



**న్యూఢిల్లీ –ప్రజా స్వేచ్ఛ**

మన చంద్రుడు క్రమంగా కుంచించుకుపోతున్నాడు. వేలు, లక్షల సంవత్సరాలుగా ఇది కొనసాగుతున్నది. దాని పరిమాణం, ఉపరితలంపై వచ్చే మార్పులు భూమిపై తప్పక ప్రభావం చూపుతాయని తాజా అధ్యయనం గుర్తించింది. దీనిపై 'ప్లానెటరీ సైన్స్' జర్నల్ కథనం ప్రకారం, చంద్రుడు నెమ్మదిగా కుంచించుకుపోతున్నాడు.లక్షలాది సంవత్సరాలుగా జరుగుతున్న మార్పుల కారణంగా చంద్రుడి వ్యాసం 160 అడుగుల మేర తగ్గిందని నాసా సైంటిస్టులు అంచనా వేస్తున్నారు. చంద్రుడు భూమి మీద సముద్ర అలలను నియంత్రిస్తాడు కాబట్టి, దాని నిర్మాణం లేదా కక్ష్యలో చిన్న మార్పులు జరిగినా.. సముద్ర అలల తీరు మారుతుంది. తీరప్రాంత పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ చక్రాలు కూడా ప్రభావితమవుతాయి.

# కాంగ్రెస్ నేత పవన్ ఖేరాకు ఇసి నోటీసులు



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఓటరు లిస్టుల్లో పేరు ఉన్నందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పవన్ ఖేరాకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని న్యూఢిల్లీ జిల్లా ఎన్నికల అధికారి సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. నోటీసుల కాపీని కూడా జత చేశారు. 'మీరు ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో పేరును నమోదు చేసుకున్నారని మా దృష్టికి వచ్చింది. ఈ విధంగా నమోదు చేసుకోవడం ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 ప్రకారం శిక్షార్హమైన నేరం. కాబట్టి ఈ చట్టం ప్రకారం ఎందుకు చర్య తీసుకోకూడదో ఈ నెల 8 ఉదయం 11 గంటల లోగా వివరణ ఇవ్వండి' అని నోటీసులో ఇసి పేర్కొంది. పవన్ ఖేరాకు రెండు నియోజకవర్గాల్లో ఓటరుగా పేరు ఉందని బిజెపి నాయకులు ఆరోపించిన కొన్ని గంటల్లోనే ఇసి ఈ నోటీసు జారీ చేయడం గమనార్హం.

# రోజుకు రెండు గంటలే స్మార్ట్ ఫోన్ వినియోగం!

### ప్రజలకు జపాన్ ప్రభుత్వం షాక్




**టోక్యో, –ప్రజా స్వేచ్ఛ**

ఒక అనూహ్య నిర్ణయంతో జపాన్ ప్రభుత్వం ప్రజలకు షాక్ ఇచ్చింది. డిజిటల్ వ్యసనం తగ్గించడానికి, ప్రజల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి టయోకే పట్టణ పౌరులు ఇక నుంచి స్మార్ట్ ఫోన్ వినియోగాన్ని రోజుకు రెండు గంటలకు మాత్రమే పరిమితం చేయాలని ప్రతిపాదించింది.దీనికి సంబంధించిన ముసాయిదా ప్రతిపాదనలను మున్సిపల్ అసెంబ్లీ పరిశీలనలో ఉన్నాయి. ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్ల పెంపు, నిద్ర నాణ్యతను పెంచడానికి, కుటుంబం, సమాజ బాంధవ్యాలు మెరుగుపర్చడానికి ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలిపింది. అయితే ఈ ప్రతిపాదనను నగర పౌరులు తీవ్రంగా నిరసిస్తున్నారు.

# పాకిస్థాన్‌కు మద్దతిచ్చినందుకే భారత్ మమ్మల్ని దెబ్బకొట్టింది

**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**



షాంఘై సహకార సంస్థ సదస్సులో పూర్తి సభ్యత్వం కోసం అజర్‌బైజాన్ చేసిన ప్రయత్నాన్ని భారత్ అడ్డుకుంది. ఈ చర్యపై అజర్‌బైజాన్ స్పందించింది. తాము పాకిస్థాన్ తో సన్నిహిత సంబంధాలు కొనసాగించడం వల్లే భారత్.. ప్రపంచ వేదికలపై తమను దెబ్బకొట్టిందని భారత్‌పై అక్కసు వెళ్లగక్కింది.ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్‌కు సహకారం అందించినందుకే షాంఘై సహకార సంస్థలో పూర్తి సభ్యత్వం కోసం తాము చేసిన ప్రయత్నాన్ని భారత్ అడ్డుకుందని ఆరోపించింది. ఈ చర్యలు బహుపాక్షిక దౌత్య ఉల్లంఘనలేనని ప్రేలాపన చేసింది. అంతర్జాతీయ వేదికల్లో తమపై భారత్ ఎన్ని చర్యలు తీసుకున్నా తాము ఇస్లామాబాద్‌తో సంబంధాలు కొనసాగిస్తామని, అది తమ మిత్ర దేశమని అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అధికప్రసంగం చేశారు. రాజకీయంగా, సాంస్కృతికంగా, వ్యూహాత్మకంగా అజర్‌బైజాన్, పాకిస్థాన్ దేశాల మధ్య లోతైన బంధాలు ఉన్నాయని ఇల్హామ్ వ్యాఖ్యానించారు. చైనాలోని తియాన్‌జిలో ఇటీవల నిర్వహించిన షాంఘై సహకార సంస్థ సదస్సులో అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలీయేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో సమావేశమై.. ఇటీవల భారత్‌తో జరిగిన ఘర్షణల్లో విజయం సాధించారని పాక్ ప్రధానిని అభినందించారు. ఈ క్రమంలో ఎస్‌సీవోలో అజర్‌బైజాన్ పూర్తి సభ్యత్వానికి భారత్ అడ్డుతగిలింది.పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్‌తోపాటు, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడులు నిర్వహించింది. ఆ సమయంలో అజర్‌బైజాన్ పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతిచ్చింది. తుర్కియే కూడా బహిరంగ మద్దతు తెలిపింది. దాంతో ఆ రెండు దేశాలపై యమన దేశంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.

# ర్యాలీలో పోయిన పల్సర్ బైక్.

### కొత్త బైక్ బహుమతిగా ఇచ్చిన రాహుల్‌గాంధీ



**. న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

బీహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర ర్యాలీలో బైకు పోగొట్టుకున్న ఓ దాబా ఓనర్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం కొత్త బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. ఆగస్టు 27న దర్బంగాలో రాహుల్ గాంధీ రోడ్‌షో, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ మార్గంలో పార్క్ చేసిన బైక్‌లను భద్రతా సిబ్బంది ఆ ర్యాలీకి ఉపయోగించారు.వాటిలో ఓ దాబా యజమాని శుభమ్‌కు చెందిన పల్సర్ 220 బైక్ కూడా ఉంది. శుభమ్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రతా సిబ్బంది టీ తాగడానికి తన దాబా దగ్గర ఆగారు. టీ తాగిన తర్వాత రోడ్ షో కోసం బైక్ కావాలని అడిగారు. ఈ రోడ్ షో కేవలం 1.5 కిలోమీటర్ల మాత్రమే ఉంటుందని, తర్వాత తిరిగిస్తామని హామీ ఇచ్చారు. శుభమ్ అంగీకరించడంతో అతడిని కూడా తమతో తీసుకెళ్లారు. కానీ కొంతదూరం వెళ్లిన తర్వాత శుభమ్‌ను ఒక కారులో ఎక్కించారు.ర్యాలీ ముగిసిన తర్వాత శుభమ్‌కు తన బైకు కనిపించలేదు. ఎంత వెతికినా తన బైకుగానీ, తన దగ్గర బైకు అడిగి తీసుకున్న భద్రతా సిబ్బందిగానీ కనపడలేదు. తర్వాత భద్రతా సిబ్బందికి ర్యాలీ ప్రాంతంలో ఆరు బైక్‌లు లభ్యమయ్యాయి. అయితే అందులో శుభమ్ బైకు లేదు. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుడు శుభమ్ యాదవ్‌కు తెలిసింది. దాంతో ఆయన శుభమ్‌ను పట్నాకు రావాలని ఆహ్వానించాడు.దాంతో పట్నాలో జరిగిన ఓటర్ అధికార్ యాత్ర ముగింపు కార్యక్రమ వేదిక వద్దకు శుభమ్ వెళ్లాడు. ఆ వేదికపై రాహుల్ గాంధీ స్వయంగా తనకు కొత్త బైకు తాళాలు అందించారు. ర్యాలీలో తాను కోల్పోయిన మోడల్ బైకు రాహుల్‌గాంధీ తనకు బహుమతిగా ఇచ్చారని శుభమ్ తెలిపారు.

# అంతర్జాతీయ స్థాయిలో ‘బతుకమ్మ’కు మరింత ఖ్యాతి







తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

-అంతర్జాతీయ స్థాయిలో ‘బతుకమ్మ’కు మరింత ఖ్యాతి
-రియో కార్నివాల్ తరహాలో విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా కార్యక్రమాలు
-వేయి స్థంభాల గుడిలో బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభిస్తాం
-28న ఎల్బీ స్టేడియంలో గిన్నిస్ బుక్ రికార్డు కోసం పదివేల మందితో సంబరాలు
-బతుకమ్మ సావనీర్, చాంప్-2025 పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రులు
- షెడ్యూల్‌ను విడుదల చేసిన జూపల్లి, కొండా సురేఖ, సీతక్క

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**
అంతర్జాతీయస్థాయిలో బతుకమ్మ పండుగకు మరింత ఖ్యాతి తీసుకొస్తామని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. విదేశీ పర్యటకులను ఆకర్షించేలా రియోకార్నివాల్ తరహాలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. దసరా పండుగను పురస్కరించుకుని బతుకమ్మ ఉత్సవాలను వరంగల్ జిల్లా వేయి స్థంభాల గుడిలో ప్రారంభిస్తామన్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్కతో కలిసి సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆయన విడుదల చేశారు. అనంతరం ‘చాంప్-2025, బతుకమ్మ సావనీర్’ను ఆవిష్కరించారు. అనంతరం జూపల్లి విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశ ప్రజలు అమితగా ఇష్టపడేలా నూతన పర్యాటక విధానాన్ని తీసుకొస్తామని వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించడంలో రాష్ట్రాన్ని ముందువరసలో నిలబెడతామని తెలిపారు. పర్యాటకం, తెలంగాణ సంస్కృతి ఈ రెండింటి మేళవింపుగా మిస్ వరల్డ్ ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. తెలంగాణ పండుగల విశిష్టత, మన సంస్కృతి అంతర్జాతీయ పర్యాటకులకు తెలిసేలా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రకృతిని గొప్పగా ఆరాధించే ఉత్సవం బతుకమ్మ అనీ, రకరకాల పూలను ఒక్కచోట అలంకరించి బతుకమ్మగా కొలవడం మన ప్రత్యేకత అని గుర్తు చేశారు. పూలతో చేసే ఈ పండుగ ప్రపంచంలో మరెక్కడా లేదని తెలిపారు. ‘బతుకమ్మ కేవలం ఒక పండుగ కాదు ఇది తెలంగాణ ఆత్మ గీతం’ అని చెప్పారు. ప్రకృతి, పర్యావరణం, పూలతో మన బంధాన్ని ప్రతిబింబించేలా బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తామన్నారు. ప్రతి తెలంగాణవాసి గుండెల్లో పూల పరిమళంలా నిలిచేలా ఉత్సవాలను చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని పెంచిన బతుకమ్మ అని గుర్తు చేశారు. బ్రెజిల్‌లో ప్రతియేటా ఘనంగా నిర్వహించే ‘రియో కార్నివాల్’ తరహా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుందని తెలిపారు. బ్రెజిల్ పర్యాటక రంగానికి ‘రియో కార్నివాల్’ గ్లోబల్ ఐడెంటిటీ ఎలా ఇచ్చిందో, బతుకమ్మ పండుగ కూడా తెలంగాణ టూరిజానికి అలాంటి బ్రాండ్ ఐడెంటిటీ ఇస్తోందని ఆయన ఆకాంక్షించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బతుకమ్మ పండుగను వరంగల్‌లో పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. మహిళలకు ఎంతో ఇష్టమైన పండుగ బతుకమ్మ అని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ బీఆర్ఎస్ ఉనికి ప్రమాదంలో పడిన ప్రతిసారీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడుతుందని విమర్శించారు. రెండు వందల బతుకమ్మ చీరలిచ్చి బీఆర్ఎస్ నేతలు వందలసార్లు ప్రచారం చేసుకున్నారని విమర్శించారు.

**బతుకమ్మ ఉత్సవాల షెడ్యూల్ విడుదల**

- సెప్టెంబర్ 21 నుంచి సెప్టెంబర్ 30 వరకు బతుకమ్మ వేడుకలు
-21న వరంగల్‌లోని వేయి స్థంభాల గుడి వద్ద ప్రారంభం
-22 నుంచి 24 వరకు ప్రతి రోజు మూడు, నాలుగు జిల్లాల్లో పర్యాటక, సాంస్కృతిక ప్రదేశాల్లో వేడుకలు
-27న ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ కార్నివాల్
-28న ఎల్బీస్టేడియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రయత్నం, పదివేల మంది మహిళలు పాల్గొంటారు
-29న పీపుల్స్ ప్లాజాలో ఉత్తమ బతుకమ్మ పోటీలు, అదే రోజు ఐటీ ఉద్యోగులకు, రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు పోటీలు
-30న ట్యాంక్ బండ్ వద్ద గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, ఫ్లోరల్ హెూలీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు
-28న బతుకమ్మ సైకిల్ రైడ్, 29న మహిళల బైకర్స్ రైడ్, 30న వింటేజ్ కార్ ర్యాలీ
-మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో నాలుగు రోజులపాటు బతుకమ్మ థీమ్ ఆర్ట్ క్యాంప్ ( 25,26,27,28 తేదీల్లో)
-పీపుల్స్ ప్లాజాలో స్వయంసహాయక సంఘాలతో ‘సరస్ బజార్’
-బతుకమ్మ ఆకారంలో అలంకరించిన ఫ్లోట్స్‌ను హుస్సేన్ సాగర్‌లో విడుదల
-రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాశాలల్లో బతుకమ్మ కార్యక్రమాలు
-హైదరాబాద్ తో పాటు జిల్లాల్లో బతుకమ్మ వర్క్‌షాప్‌లు
-సెప్టెంబర్ 21 నుంచి 30 వరకు బతుకమ్మ వెల్‌కమ్ డ్యాన్స్, ఢిల్లీ, ముంబై నుంచి హైదరాబాద్‌కు వచ్చే అన్ని విమానాల్లో ప్రదర్శిస్తారు.
-ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే సందర్శకులు, హైదరాబాద్‌లో స్థిర నివాసం ఉంటున్న ఇతర రాష్ట్రాల ప్రజలను, స్థానిక ప్రజలను ఉత్సవాల్లో పాల్గొనేలా చేయడం, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే సందర్శకుల కోసం ప్రత్యేక టూర్లు
-ఎయిర్ ఇండియా, ఇండిగో ఇన్-ఫ్లైట్ మ్యాగజైన్ల ద్వారా ప్రచారం
-ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, చెన్నై, బెంగళూరు వంటి నగరాల్లోని టూర్ ఆపరేటర్లు పాల్గొంటారు
-స్థానిక ఎఫ్ఎమ్ చానెల్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, హెూర్డింగ్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విస్తృత ప్రచారం

## వినాయక మండపం వద్ద ఘనంగా పూజలు అన్నదానం..





**మందమర్రి, ప్రజాస్వేచ్ఛ**
మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ లోని శివాని స్కూల్ పక్కన ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక మండలి వద్ద మంగళవారం భక్తులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగును ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా మండపం కమిటీ సభ్యులు బింగి రాజన్న,సొతుకు సుదర్శన్, మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా విఘ్నేశ్వరుని ప్రతిష్టించి ఇక్కడ పూజ నిర్వహిస్తున్నామని అన్నారు.వినాయకుని ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో అల్వాల సదానందం,బింగి వినయ్,బింగి శివకుమార్, రాజు,కేదారి,బొల్లి శ్యాంబాబు,రాంబాబు,గోపి కృష్ణ,రాజు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వనమహెూత్సవ కార్యక్రమం




**జగిత్యాల, ప్రజా స్వేచ్ఛ**
కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ‘ఏక్ పేడ్ మా కె నామ్ పర్’ (అమ్మ పేరు మీద ఒక చెట్టు) వనమహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో.ప్రధానోపాధ్యాయుడు చిలుముల రాజేష్, గ్రామ కార్యదర్శి రాంపెల్లి రవళి, గ్రామ పెద్దలు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లింగంపల్లి లక్ష్మి, ఉపాధ్యాయులు మండలజు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ, ఆడెపు నరేష్, అల్లాడి హరి ప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి



**జగిత్యాల ప్రజా స్వేచ్ఛ**
మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దీపక్ రాజ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ దినేష్,తిమ్మాపూర్ మాజీ ఉపసర్పంచ్ సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్,మోహన్,శ్రీను, వెంకటేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక లడ్డును 1,60,000 లకు కైవసం చేసుకున్న శేఖర్ యాదవ్



**చేవెళ్ళ ,ప్రజా స్వేచ్ఛ**
చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఘనాపురం శేఖర్ యాదవ్ వినాయకుడి లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో అందుకున్నారు.
చేవెళ్ళ మున్సిపల్ కేంద్రంలోని వెంకట్ రమణ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డును వేలం పాటలో 1,60,000 రూపాయలకు దామరగిద్ద కు చెందిన ఘనాపురం శేఖర్ యాదవ్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ శేఖర్ యాదవ్ అతని తండ్రి బాలయ్యలను శాలువాతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని వారికి అందించారు. వినాయకుడి ఆశీస్సులు శేఖర్ కుటుంబానికి ఎల్లవేళలా ఉంటాయని ఉత్సవ కమిటీ పేర్కొంది.

# దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు...

**వరంగల్ జిల్లా: ప్రజా స్వేచ్ఛ ...**
మండల కేంద్రంలో మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డా!! వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనహృదయ నేత పేద ప్రజల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి వర్యులు డా!! వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహెూన్నత నేత అని కొనియాడారు..ఆయన పాలన రామరాజ్యం తలపించెనని పేదల కోసం చివరి శ్వాస వరకు పరితపించిన నాయకుడు డా!! వైఎస్ రాజశేఖరరెడ్డి గారని సంక్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యకర్తలే సైనికులుగా కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా పని చేసిన గొప్ప నాయకుడు వైఎస్ అని సంక్షేమ పథకాల రారాజు అలుపెరుగని నేత పథకాల నిర్మాత ప్రజా సంక్షేమమే శ్వాసగా పాలన సాగించారని ఆ మహానేత వైయస్ఆర్ ప్రజల గుండెల్లో చెదిరిపోని చిరునవ్వు ఆయన సొంతమని పరిపాలనలో ఆయనది ఒక నవశకం ఒక ప్రయాణం మిగిల్చింది మాకు తీరని శోకమని ఉమ్మడి రాష్ట్రంలో మేటి నేత ప్రజాబంధావుడు మరుపురాని మహానేత డా!! వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ మండల కార్యదర్శిలు భూక్య మోహన్ నాయక్ చెవ్వ వెంకన్న సొసైటీ డైరెక్టర్ చీర అశోక్ మాజీ ఎంపీటీసీ రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్ మాజీ సర్పంచ్ స్వామి నాయక్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్ దారవత్ రాములు జోరు వీరయ్య గౌడ్ మెంతుల రమేష్ కుండే కుమారస్వామి కంది నారాయణ రెడ్డి తోట రాము బాబు సూరయ్య సూఖ్య మురళి యువజన కాంగ్రెస్ నాయకుడు వనపర్తి శోభన్ తదితరులు పాల్గొన్నారు..



# భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు

## మచ్చ విశ్వాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**గోదావరిఖని , ప్రజా స్వేచ్ఛ** ఈరోజు స్థానిక గోదావరిఖనిలోని హనుమాన్ నగర్ గల ప్రధాన రహదారి అయినటువంటి రోడ్డులో పెద్ద గుంత ఏర్పడింది అది చాలా ప్రమాదకరంగా ఉంది మరియు ఈనెల 5వ తారీఖు జరగబోయే నిమజ్జనం కి వెళ్లే గణనాధుల ప్రధాన రహదారి ఇదే దారి మీదుగా వినాయకులు నిమజ్జనానికి వెళ్లడం జరుగుతుంది కాబట్టి స్థానిక మున్సిపల్ అధికారులు మరియు సింగరేణి యాజమాన్యం దీనిపై త్వరగా స్పందించి యుద్ధ ప్రాతిపాదికంగా ఈ గుంత పూడిక జరిపించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో సీనియర్ మెకానిక్ దామోదర్ భారతీయ జనతా పార్టీ నాయకులు బంగారు సునీల్ మరియు స్థానికులు బబ్బి,ముకేశ్,నీలపు శ్రీనివాస్,సురేష్ మరియుభారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు మాట్లాడుతూ..గోదావరిఖనిలోని హనుమాన్ నగర్ గల ప్రధాన దారి అయినటువంటి రోడ్డులో పెద్ద గుంత ఏర్పడింది అది చాలా ప్రమాదకరంగా ఉంది మరియు ఈనెల 5వ తారీఖు జరగబోయే నిమజ్జనం కి వెళ్లే గణనాధుల ప్రధాన దారి ఇదే కాబట్టి స్థానిక మున్సిపల్ అధికారులు మరియు సింగరేణి యాజమాన్యం దీనిపై త్వరగా స్పందించి యుద్ధ ప్రాతిపాదికంగా ఈ గుంత పూడిక జరిపించాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సీనియర్ మెకానిక్ దామోదర్ భారతీయ జనతా పార్టీ నాయకులు బంగారు సునీల్ నీలపు శ్రీనివాస్ బబ్బి సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన


## మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్....



**వరంగల్ జిల్లా: ప్రజా స్వేచ్ఛ** మండలంలోని లింగాపురం గ్రామంలో మంగళవారం నూతన రేషన్ కార్డులను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ లబ్ధిదారులకు అందజేశారు. ముత్యాల సాంబయ్య 30500,గోపతి స్వప్న 16500 లకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి రుణపడి ఉంటామని ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మండల మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందని మాయ మాటలు చెప్పి మోసం చేసిందని ఆయన అన్నారు..కొత్త రేషన్ కార్డులు జారీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎంతో మంది అర్హులైన కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం లో రేషన్ కార్డులు రావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.. 65 కార్డులకు కుటుంబ సభ్యులను కొత్తగా యాడ్ చేసి మంజూరి ఇచ్చారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,బొడ్డుపెల్లి రవి, అమిరెడ్డి జయకుమార్,బొంత రాజు,ఒరంగంటి కమలాకర్,నరిగే శ్రీనివాస్,గొట్టే శివకుమార్,చేలగోల దూడయ్య,రాజు,గొట్టే ఐలయ్య,పోతు శ్రీనివాస్,మూగల రాజకుమార్,తలేబోయిన యాకయ్య,చిన్నాల రవి పంచాయతీ కార్యదర్శి అనిత కారోబార్ లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు...

## -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ , ప్రజా స్వేచ్ఛ** ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ లోని వై యస్ ర్ విగ్రహనికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల అందరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని ఎప్పటికీ అందరి హృదయాలలో సజీవంగా ఉంటారని అన్నారు. వారి పరిపాలన ఎంతోమంది రాజకీయ నాయకులకు ఆదర్శనీయం అని అన్నారు. వారు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎంతోమంది రైతుల, నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని. వారి లాంటి ప్రజా నాయకులు మళ్ళీ రారు అని. వారి సిద్ధాంతాలను బావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరికీ ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కవిత-కల్వకుంట్ల కొత్త నాటకం



**వాటాల పంపకాలతో అంతర్గత కుమ్ములాటలు : టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబా, ప్రజా స్వేచ్ఛ** ఎమ్మెల్సీ కవిత పాత్రతో కల్వకుంట్ల కుటుంబం కొత్త నాటకానికి తెరదించిందని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వాటాల పంపకాల వల్లే ఆ దొంగల ముఠా మధ్య అంతర్గత కుమ్ములాటలు తలెత్తేయని తెలిపారు. కవిత రూపంలో కేసీఆర్‌ను రక్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ లో ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, మల్లు రవి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, సాట్ చైర్మెన్ శివసేనారెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. శివుని అజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్నట్టు కాళేశ్వరం అవినీతికి కేసీఆర్ అనుమతి లేదా? అని ప్రశ్నించారు. కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలే నిజమైతే ఆనాడు హరీశ్‌రావుపై కేసీఆర్ చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ కోవిదుడు పీసీ. ఘోష్ పరిపూర్ణంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీశారని తెలిపారు. అనంతరమే ఆయన కేసీఆర్, హరీశ్‌రావులను దోషులుగా తేల్చిందని చెప్పారు. కమిషన్ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో చర్చించిన అనంతరమే ఆ కేసును సీబీఐకి అప్పగించిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కర్త, కర్మ, క్రియ తానేనంటూ చెప్పుకున్న కేసీఆర్ అందులో జరిగిన అవినీతికి కూడా బాధ్యత వహించాలని హెచ్చరించారు. నిన్నమొన్నటిదాకా కేటీఆర్‌పై ఆరోపణలు చేసిన కవిత తన అస్త్రాన్ని హరీశ్‌రావుపై మళ్లించడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. త్వరితగతిన సీబీఐ విచారణ పూర్తి చేసి బాధితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కరాటే విజేతలకు మహేశ్‌కుమార్ అభినందనలు బెంగుళూరులో జరిగిన నాలుగోవ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్–2025 పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ ఘనంగా సన్మానించారు.

# నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



**మక్తల్ ,ప్రజా స్వేచ్ఛ** కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల కళ్ళల్లో అంతులేని సంతోషంతో రేషన్ కేంద్రాల వద్ద సన్న బియ్యం తీసుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ మంత్రి వాకిటి శ్రీహరి గార్లకు ధన్యవాదాలు తెలిపిన రేషన్ లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏకంగా దశాబ్ద కాలం పాటు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయకుండా టిఆర్ఎస్ హయాంలో ఎంతో ఇబ్బందులు పడ్డ పేద ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డుల మంజూరీతో పట్టరాని సంతోషం వ్యక్తం చేస్తున్నారు తాజాగా నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఈ నెల నుంచే ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా మక్తల్ పట్టణంలోని అన్ని రేషన్ కేంద్రాల వద్ద కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులను కలవగా వారు పట్టలేని సంతోషం వ్యక్తం చేస్తూ టిఆర్ఎస్ హయాంలో గత 10 సంవత్సరాల నుంచి నూతన రేషన్ కార్డుల కోసం కళ్ళు కాయలు కాసేలాగా ఎదురు చూసామని అయినా కూడా రేషన్ కార్డులను మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభమైందని అన్నారు గత ప్రభుత్వ హయాంలో రేషన్ షాపులలో కేవలం దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేయగా తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఇందుకు కాంగ్రెస్ పెద్దలకు రేషన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు కేవలం మక్తల్ పట్టణంలోనే దాదాపు 1000 వరకు నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది సంఖ్యలో నూతన రేషన్ కార్డులు మంజూరై రేషన్ బియ్యం పంపిణీ కూడా ప్రారంభమైనట్లు తెలిపారు గతంలో రేషన్ కార్డుల కోసం పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే నూతన రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించి విజయవంతంగా దాదాపుగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను మంజూరు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని మరోసారి నిరూపించుకుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు

కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బి గణేష్ కుమార్ ఏ రవికుమార్ కట్ట వెంకటేష్ మందుల నరేందర్ బోయ వెంకటేష్ కున్ని నాగేందర్ వాకిటి శ్యామ్ వర్కూర్ ఆంజనేయులు మిస్కిన్ నాగరాజ్ కల్లూరి గోవర్ధన్ ఆత్కూరు వెంకట్ రెడ్డి అబ్దుల్ రెహమాన్ ఫయాజ్ టీవీ9 వెంకటేష్ నరసింహులు గౌడ్ అశోక్ గౌడ్ వాకిటి భీమేష్ వాకిటి కృష్ణ భాస్కర్ సురేష్ కుమార్ నరసింహ వాకిటి ప్రవీణ్ భీమేష్ అనాజ్ రేషన్ డీలర్లు గోవిందు సుధాకర్ రెడ్డి మిఠాయి సాయి మహాదేవమ్మా వట్టం శేఖరయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛందంగా బిజెపి పట్టణ బంద్ విజయవంతం



**వనపర్తి జిల్లా, ప్రజా స్వేచ్ఛ** వనపర్తి పట్టణంలో బిజెపి బందుకు పిలుపునివ్వడంతో బిజెపి నాయకుల పై అక్రమ అరెస్టులు, కేసులు నిరసిస్తూ బిజెపి పార్టీ బంద్ పిలుపునివ్వడంతో వర్తక వాణిజ్య సంఘాలు, విద్యాసంస్థలు, కళాశాలలు మర్చంట్ అసోసియేషన్, బులియన్ మర్చంట్, పలు కళాశాల,స్కూళ్లలో నోటీస్ బోర్డ్ లో సెలవు ప్రకటించడం జరిగింది వనపర్తి ప్రధాన కూడలిలో బిజెపి శ్రేణులు బందుకు సహకరించగలరని ర్యాలీలో పాల్గొనడం జరిగింది వనపర్తి పట్టణ బిజెపి బంద్ ఉద్దేశించి వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ వనపర్తి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లను, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చి వారి కార్యకలాపాలను భారత ప్రధాని నరేంద్ర మోడీ ని శవయాత్ర తీసుకోవచ్చు,దిష్టిబొమ్మ దహనం చేసినారు, కేసు నమోదు చేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఎటువంటి కేసు నమోదు కాలేదు భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిని అనుచిత వ్యాఖ్యలు చేసిన నిరసనంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడంతో బిజెపి నాయకుల అరెస్టు చేసి, అక్రమ కేసు నమోదు చేశారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కి గట్టిగా బుద్ధి చెప్తాం పోలీస్ వ్యవస్థ ప్రజలను కాపాడి, వనపర్తి పట్టణం శాంతియుతంగా ఉండాలి కానీ, కాంగ్రెస్ నాయకుల ప్రజల మధ్య అలజడిని సృష్టించకూడదని హెచ్చరించారు బిజెపి శాంతియుతంగా చేసే కార్యక్రమాలపై అక్రమంగా కేసులు చేస్తే ఇంకా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, కల్పన, జిల్లా ఉపాధ్యక్షులు బాశెట్టి శ్రీనివాసులు, మొరార్జీ నాయక్, బాబురావు, పద్మ,కుమారస్వామి, సీతారాములు, జిల్లా కార్యదర్శి రామ్ రెడ్డి, కాటమోని కృష్ణ గౌడ్, శివారెడ్డి,జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఖలీల్,జిల్లా పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూగుర రాములు, దంతోజ్ నవీన్, తన ఉపాధ్యక్షులు ఉంద కోటి అంజి, రాయన్న సాగర్,విజయ్, కడమంచి శివ తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 206 పాయింట్లు డౌన్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. మార్కెట్లు ఉదయం లాభాల్లో మొదలైనా.. చివరకు నష్టాల్లోకి జారుకున్నాయి. మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు నష్టాల్లోకి వెళ్లాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. 80,520 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 70,761.14 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 80,008.50 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 206.61 పాయింట్లు పతనమై.. 80,157.88 వద్ద ముగిసింది. నిఫ్టీ 45.45 పాయింట్లు తగ్గి 24,579.60 వద్ద స్థిరపడింది. దాదాపు 2,413 షేర్లు లాభపడగా.. 1,551 షేర్లు పతనమయ్యాయి. డాలర్ ఐదు వారాల కనిష్ట స్థాయికి చేరుకుంది. బంగారం రికార్డు స్థాయికి చేరుకుంది. పెట్టుబడిదారులు ఈ వారం ఆర్థిక డేటా కోసం ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్‌లో ఫెడరల్ రిజర్వ్ రేట్ల కోత అంచనాలను బలోపేతం చేయనున్నది. ఈ నెల చివరలో ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని మార్కెట్లు విస్తృతంగా అంచనా వేస్తున్నాయి.25 బేసిస్ పాయింట్ల కోతకు 89శాతం అవకాశం ఉంది. కానీ, ఈ వారం డేటా పెట్టుబడిదారులు సెంట్రల్ బ్యాంక్ కోత దిశగా మొగ్గు చూపుతుందా? లేదా? అంచనా వేసేందుకు సహాయపడనున్నది. ఫెడ్ పాలసీ సమావేశానికి వారం ముందు, సెప్టెంబర్ 11న విడుదల కానున్న ఆగస్టు మాసానికి సంబంధించిన యూఎస్ ద్రవ్యోల్బణ నివేదిక, కేంద్ర బ్యాంకు దశలను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. స్విస్ ఫుడ్ దిగ్గజం చీఫ్ ఎగ్జిక్యూటివ్ లారెంట్ ఫ్రీక్సేను సబార్డినేట్‌తో అక్రమ సంబంధం ఉందనే ఆరోపణలపై పదవీకాలం పూర్తి అయిన ఏడాది తర్వాత నెస్లే మంగళవారం 3శాతానికి పడిపోయింది. సెన్సెక్స్‌లో పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, రిలయన్స్, బీఈఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎటర్నల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా, టైటాన్, బజాజ్ ఫైనాన్స్ లాభాల్లో ముగియగా.. టీసీఎస్, మారుతి, హెచ్‌సీఎల్ టెక్, ఎస్‌బీఐఎన్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్‌అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, ట్రెంట్, టాటా మోటార్స్, కొటక్ బ్యాంక్, ఏషియన్ పేయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎంఅండ్ఎం నష్టాల్లో ముగిశాయి.

## భారత విపణిలో టెస్లాకు నిరాశే.. ఆశించిన స్థాయిలో లేని బుకింగ్స్..!

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జులై 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఆ తర్వాత ఢిల్లీలో రెండో షోరూంను కూడా లాంఛ్ చేసింది. ఎన్నో అంచనాలతో భారత విపణిలోకి అడుగుపెట్టిన టెస్లాకు నిరాశే ఎదురైంది. ఆశించిన స్థాయిలో బుకింగ్స్ జరగలేదని సమాచారం.బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం.. జులై నుంచి ఇప్పటి వరకూ మొత్తం 600 బుకింగ్స్ మాత్రమే వచ్చాయి. కంపెనీ అంచనాల కంటే ఇవి చాలా తక్కువ. ఎందుకంటే టెస్లా ప్రపంచ వ్యాప్తంగా కేవలం నాలుగు గంటల్లోనే ఇన్ని కార్లను విక్రయిస్తుంది. దీంతో భారత్‌లో టెస్లాకు అనుకున్నంత స్పందన రాలేదని కంపెనీకి చెందిన కీలక వ్యక్తులను ఊటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. టెస్లా భారత్‌లో ఈ ఏడాది 350 నుంచి 500 కార్లను డెలివరీ




చేయాలని ప్లాన్ చేసుకుంది. ఇందు కోసం మొదటి బ్యాచ్ షాంఘై నుంచి ఈ నెల మొదట్లో భారత్‌కు చేరుకోవచ్చని సమాచారం. ఈ వాహనాల డెలివరీలను ప్రస్తుతానికి ముంబై, ఢిల్లీ, పుణే, గురుగ్రామ్ నగరాలకే పరిమితం చేయాలని కంపెనీ భావిస్తోంది. పూర్తి చెల్లింపుల తర్వాతే కార్లను డెలివరీ చేయనుంది.ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది టెస్లా. RWD (రియర్-వీల్ డ్రైవ్), లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది.వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే RWD వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. అయితే, భారత్‌లో సగటు ఎలక్ట్రిక్ కారు ధర రూ.22 లక్షలు ఉంది. టెస్లా మోడల్ వై ధర దాదాపు రూ.60 లక్షల వరకు ఉంది. టెస్లాకు బ్రాండ్ పేరు ఉన్నప్పటికీ ఎక్కువ ధర కారణంగా భారత EV మార్కెట్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోతోందన్నది టాక్.

## తక్కువ ధరకే అదిరిపోయే ఫీచర్లతో శాంసంగ్ నుంచి 5జీ మొబైల్..

### విడుదలకు ముందే వివరాలు లీక్!

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ కంపెనీ శాంసంగ్ సరికొత్త 5జీ మొబైల్‌ను లాంచ్ చేయబోతుంది. Samsung Galaxy F 17ను త్వరలోనే భారత విపణిలోకి తీసుకురానుంది. అయితే ఈ ఫోన్‌కు సంబంధించిన ఫీచర్లు, ఇతర వివరాలను శాంసంగ్ కంపెనీ రిలీజ్ చేయడానికి ముందే దీని స్పెసిఫికేషన్లు లీకయ్యాయి.పలు ఆన్‌లైన్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో ఈ స్మార్ట్‌ఫోన్‌కు సంబంధించిన ఫీచర్లు వైరల్‌గా మారాయి. ఆ లీకుల ప్రకారం.. ప్రకారం ఈ మొబైల్ ఎక్సీనోస్ 1330 చిప్‌సెట్ ప్రాసెసర్‌తో పాటు 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీ, సూపర్ AMOLED డిస్‌ప్లే, 90 హెడ్జ్ రీఫ్రెష్‌తో



వస్తుంది. స్క్రీన్‌పై స్క్రాచ్‌లు పడకుండా గొరిల్లా గ్లాస్ విక్టస్ స్క్రీన్‌ను ఇస్తున్నారు. ఇందులో 50 మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరాతో పాటు 5 మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్, 2 మెగా పిక్సెల్ మాక్రో కెమెరాలు ఉన్నాయి. సెల్ఫీల కోసం 13 మెగా పిక్సెల్ ఫ్రంట్ కెమెరా ఇస్తున్నారని తెలుస్తోంది.ఈ స్మార్ట్‌ఫోన్25 వాట్ ఫాస్ట్ చార్జింగ్ సపోర్టుతో వస్తుంది. కాగా, ఇందులో చార్జర్ రావడం లేదని లీకుల ద్వారా తెలుస్తోంది. ఆండ్రాయిడ్ 15 ఓఎస్‌తో ఈ మొబైల్ వస్తుంది. ఇందులో ఆరు సంవత్సరాల ఆండ్రాయిడ్ అప్‌డేట్స్‌తో పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ అందించనున్నారని సమాచారం. ఇందులో ఏఐ ఫీచర్లు కూడా ఉన్నాయని లీకుల్లో చెబుతున్నారు.ఈ స్మార్ట్ ఫోన్ ధర విషయానికొస్తే 4 జీబీ ర్యామ్, 128 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ధరను 14,499 రూపాయలుగా నిర్ణయించినట్లు లీకుల ద్వారా తెలుస్తోంది. ఇక 6 జీబీ ర్యామ్, 128 జీబీ ఇంటర్నల్‌స్టోరేజీ వేరియంట్ ధరను రూ.15,599గా నిర్ణయించారని సమాచారం.ఈ స్మార్ట్ ఫోన్ 6 సంవత్సరాల ఆండ్రాయిడ్ అప్ డేట్స్ తో పాటు 6 సంవత్సరాల సెక్యూరిటీ అప్ డేట్స్ తో రానున్నట్లు తెలుస్తుంది. అలాగే బాక్స్ లో ఛార్జర్ ని కూడా కంపెనీ ఇవ్వడం లేదని లీకుల ద్వారా తెలుస్తుంది.

## కొత్త స్పాన్సర్ వేటలో బీసీసీఐ.. రూ.300 కోట్ల టర్నోవర్ ఉంటేనే ఛాన్స్..!

భారత క్రికెట్ నియంత్రణ మండలి కొత్త జెర్సీ స్పాన్సర్ వేటలో పడింది. కేంద్ర తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్, గ్యాంబ్లింగ్ నియంత్రణ చట్టం కారణంగా డ్రీమ్ 11తో ఒప్పందం రద్దు చేసుకున్న బీసీసీఐ.. టీమిండియా కొత్త స్పాన్సర్ కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. ఆసక్తి గల కంపెనీల నుంచి బిడ్డింగ్ స్వీకరిస్తామని తెలిపింది. స్పాన్సర్ నియమ నిబంధనల గురించిన వివరాలు సెప్టెంబర్ 2 మంగళవారం నుంచి అందుబాటులో ఉంచనుంది. అంతేకాదు దరఖాస్తులు సమర్పించేందుకు సెప్టెంబర్ 16 తుది గడువుగా నిర్ణయించింది బీసీసీఐ.కొత్త స్పాన్సర్ ఎంపిక విషయంలో మాకు స్పష్టత ఉంది. ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం విధించినందున డ్రీమ్ 11 వంటి సంస్థలతో బీసీసీఐ స్పాన్సర్‌షిప్‌ను కొనసాగించదు. కొత్తగా అమల్లోకి వచ్చిన ఆంక్షల కారణంగా డ్రీమ్ 11తో ఒప్పందం ముగిసిపోయింది. అందుకే కొత్త





స్పాన్సర్ ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. ఆశావహులు సెప్టెంబర్ 16లోపు బిడ్డింగ్ వేయాలి అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించాడు.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా కొత్త స్పాన్సర్ ఎంపిక చేపట్టనుంది బీసీసీఐ. అందుకే.. స్పాన్సర్‌కు ఉండాల్సిన అర్హత ప్రమాణాలను వెబ్‌సైట్‌లో పెట్టింది. ఆర్థికంగా, వ్యక్తిగతంగా కొన్ని లక్షణాలు ఉన్న వాటినే పరిశీలిస్తామని భారత బోర్డు స్పష్టంగా పేర్కొంది. అవేంటంటే.. గత మూడేళ్ల కాలంలో కంపెనీ టర్నోవర్ సగటున రూ.300 కోట్లు ఉండాలి. కంపెనీ నికర ఆస్తుల విలువ గత మూడేళ్లలో రూ.300 కోట్లు ఉండి తీరాలి.

**వ్యక్తిగతంగా అయితే..**

కంపెనీపై, ఆ సంస్థ యజమానిపై ఎటువంటి క్రిమినల్ కేసులు ఉండకూడదు. మోసాలకు పాల్పడం, ఆర్థిక నేరాల్లో భాగమవ్వడం వంటివి అన్నమాట. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఆర్థికపరమైన ప్రయోజనాల్లో వైరుధ్యం ఉండకూడదు. ఏదైనా నేరం కింద రెండేళ్లకు పైగా జైలు జీవితం అనుభవించకూడదు. మరీ ముఖ్యంగా రిజర్వ్ బ్యాంక్ ఇండియా జాబితాలో ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ఉండకూడదు.

## భారత్‌తో వన్డే సిరీస్‌కు పాట్ కమ్మిన్స్ దూరం..! ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా..!

భారత్, న్యూజిలాండ్‌తో జరుగనున్న పరిమిత ఓవర్ల సిరీస్‌లో పాట్ కమ్మిన్స్ అందుబాటులో ఉండడం లేదని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. రాబోయే యాషెస్ సిరీస్‌కు సిద్ధమయ్యేందుకు పూర్తి ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాడని బోర్డు ఒక ప్రకటనలో పేర్కొంది. భారత్, న్యూజిలాండ్‌తో జరుగనున్న పరిమిత ఓవర్ల సిరీస్‌కు కమ్మిన్స్‌ను జట్టులోకి తీసుకోవడం లేదని.. ప్రస్తుతం రిహాబిలిటేషన్ ప్రణాళికపై దృష్టి సారిస్తాడని పేర్కొంది. కీలక సిరీస్‌లకు కమ్మిన్స్ దూరం కావడం ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ కావొచ్చు. ఇటీవల స్కాన్‌లో నడుము దిగువ భాగంలో బోన్స్‌లో ఒత్తిడి ఉన్నట్లుగా గుర్తించారు.వన్డేలు, టీ20లో శారీరక శ్రమ ఇప్పటికే విపరీతంగా పెరగడంతో గాయం మరింత ఆందోళన కలిగిస్తున్నది. వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లకు క్రికెట్ ఆస్ట్రేలియా రెగ్యులర్ కెప్టెన్‌కు ఇప్పటికే విశ్రాంతి ఇచ్చింది. గత టెస్ట్ సిరీస్ సమయంలో వెన్నునొప్పి ఉండగా.. తీవ్రత పెరిగింది.




ఇదిలా ఉండగా.. ఈ ఏడాది నవంబర్‌లో యాషెస్ సిరీస్ జరుగనున్నది. నవంబర్ 21న పెర్త్‌లో మొదలుకానున్నది. కమిన్స్ సన్నద్ధతపై బోర్డు ఆశాజనకంగా ఉంది. తొలి టెస్ట్ వరకు కోలుకుంటాడని భావిస్తుంది. అయితే, అప్పటి వరకు సన్నద్ధమవుతాడా? లేదా? అన్నది స్పష్టంగా లేదని సెలక్షన్ కమిటీ చీఫ్ జార్జ్ బెయిలీ తెలిపారు. కమిన్స్ లేకపోవడంతో మిచెల్ మార్ష్ భారత్‌తో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. అదే సమయంలో ఫాస్ట్ బౌలింగ్ భారాన్ని బెన్ ద్వార్షుయిస్, జోష్ హాజిల్‌వుడ్, సీన్ అబాట్ మోయనున్నారు. భారత్, న్యూజిలాండ్ వంటి బలమైన ప్రత్యర్థులపై ఆస్ట్రేలియా జోరు కొనసాగించే బాధ్యత వీరిపైనే ఉన్నది.ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ మిచెల్ స్టార్క్ మంగళవారం టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే, భారత్‌తో జరిగే మూడు మ్యాచుల వన్డే సిరీస్‌లో ఆడే అవకాశాలున్నది. కమ్మిన్స్ లేకపోవడం టీమిండియాకు ఊరట కలుగనున్నది. ఎందుకంటే ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో కనిపించనున్నారు. కీలమైన ఫాస్ట్ బౌలర్, రెగ్యులర్ కెప్టెన్ లేకపోవడంతో భారత జట్టులో మనోధైర్యం పెంచుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. యాషెస్‌కు ముందు ఆస్ట్రేలియా కమ్మిన్స్ విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోకూడదని మాజీలు సూచిస్తున్నారు. అందుకే భారత్, న్యూజిలాండ్‌తో సిరీస్‌లకు దూరంగా ఉంచినట్లుగా భావిస్తున్నారు.

# స్పోర్ట్స్

## అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన పాక్ బ్యాటర్ అసిఫ్ అలీ



**ఇస్లామాబాద్**

పాకిస్థాన్ బ్యాటర్ ఆసిఫ్ అలీ.. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. 33 ఏళ్ల ఆ క్రికెటర్ పాకిస్థాన్ తరపున 58 టీ20 మ్యాచ్‌లు, 21 వన్డేలు ఆడాడు. రెండు ఫార్మాట్లలో కలిపి 959 రన్స్ చేశాడు. దీంట్లో మూడు సెంచరీలు ఉన్నాయి. చివరి సారి అతను 2023 ఆసియా గేమ్స్‌లో జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2022, 2021 పాక్ టీ20 వరల్డ్‌కప్ జట్టులో అతను ఆడాడు. పాకిస్థాన్ జెర్సీ ధరించడం గొప్ప గౌరవంగా భావిస్తానని, దేశం తరపున ఆడడం గర్వంగా ఫీలవుతున్నట్లు తన సోషల్ మీడియా పోస్టులో తెలిపారు.2018 ఏప్రిల్‌లో వెస్టిండీస్ తో జరిగిన టీ20లో అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది పాక్ లీగ్ క్రికెట్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు టైటిల్ గెలుచుకున్నది. ఫైనల్లో చేజింగ్ చేస్తూ ఓ దశలో వరుసగా హ్యాట్రిక్ సిక్సర్లు కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. దీంతో అతన్న వన్డే జట్టులోకి తీసుకున్నారు. దేశవాలీతో పాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న లీగ్ క్రికెట్‌లో ఆడనున్నట్లు అసిఫ్ అలీ పేర్కొన్నాడు.



# అయ్యబాబోయ్ శ్రీలీల ఏంటీ అలా మారిపోయింది..

## గుర్తు పట్టడం కష్టమే!

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల ఈ మధ్య వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మదిని దోచేస్తుంది. ఈ చిన్నది ఎ ప్పుడూ సోషల్ మీడయాలో యాక్టివ్ గా ఉంటూ తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ కట్టిపడేస్తుంది. తాజాగా బ్లాక్ చీరలో తన అంద చందాలతో అందరినీ కట్టిపడేసింది ఈ బ్యూటీ.కన్నడ బ్యూటీ శ్రీలల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు పెళ్లి సందడి సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీలో ఈ అమ్మడు అందం, డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. మూవీ రిజల్ట్ ఎలా ఉన్నా , ఈ బ్యూటికి మాత్రం విపరీతమైన క్రేజ్ వచ్చిందనడంలో సందేహం లేదు.దీంతో ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన ప్రతి ఛాన్స్ అందుకుంటూ ఏకంగా ఒక సంవత్సరంలోనే తొమ్మిది సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి రికార్డ్ క్రియేట్ చేసింది. కానీ ఈ మూవీ అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. ఎందుకంటే? ఈ అమ్మడు చేసిన సినిమాలు చాలా వరకు డిజాస్టర్‌గా మిగిలిపోయాయి. దీంతో తర్వాత అవకాశాలు రావడం తగ్గాయి.కానీ పుష్ప2లో కిసక్కి .. అంటూ ఐటమ్ సాంగ్‌తో మరో సారి క్రేజ్ తెచ్చుకుంది. దీని తర్వాత శ్రీలీల వరసగా సినిమాలు, స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది.ఇక ఏ కాస్త సమయం దొరికినా సరే ఫొటో షూట్స్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది.తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ చీరలో డిఫరెంట్ లుక్‌లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు అందాన్ని చూస్తే ఎవ్వరైనా ఫిదా అయిపోవాల్సిందే. చాలా అందంగా ఉంది. కానీ ఈ ఫొటోలు చూసిన ఈ బ్యూటీ అభిమానులు శ్రీలీల ఏంటీ ఇలా మారిపోయింది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

# గంజాయి స్మగ్లింగ్ ఆధారంగా ఘాటి

## పుష్పతో పోలుస్తూ నెట్టింట కామెంట్స్





బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్ఇలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని పోస్టులు వెలువెడుతున్నాయి.ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి షీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటు- చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు. 'పుష్ప'లోనూ ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో అల్లు అర్జున్ కనిపించిన విషయం తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో అనుష్క ఈ క్రాస్ ఓవర్‌పై స్పందించారు. ఇది చాలా మంచి ఐడియా అని.. అదే జరిగితే ఆడియన్స్‌కు థ్రిల్ ఖాయమన్నారు. క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటించడంపై అనుష్క స్పందించారు. వేదం సినిమాలో సరోజ పాత్ర ఇప్పుడు 'ఘాటి'లో షీలావతి.. రెండింటినీ నేను ఎప్పటికీ మర్చిపోలేను. క్రిష్ నన్ను నమ్మి ఇలాంటి అవకాశం ఇవ్వడం గౌరవంగా ఉంది. 2023లో నాకు 'ఘాటి' గురించి చెప్పారు. ఆసక్తిగా అనిపించింది. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో ఇదీ ఒకటవుతుందని తెలిపారు. 'పుష్ప', 'ఘాటి'లపై దర్శకుడు క్రిష్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నేను ఏ సినిమా తీసినా సొసైటీ-పై నిబద్ధతతోనే తీస్తాను. 'పుష్ప' సినిమా ఒక వ్యక్తి స్వాగ్‌ను చూపుతూ తీసిన చిత్రం. అల్లు అర్జున్ అందులో అద్భుతంగా నటించారు. సుకుమార్ దాన్ని గొప్పగా చిత్రీకరించారు. వైల్డ్‌ఫైర్ అనే దాన్ని ప్రపంచానికి చూపించారు. అది ఒకతరహా.. 'ఘాటి' మరో రకమైన చిత్రం. ప్రస్తుతం సమాజంలో గంజాయి వల్ల ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి. ఈ గంజాయి స్మగ్లింగ్ వెనక చాలా జరుగుతుంది. దీనికి ఎంతోమంది బలైపోతున్నారు. ఈ అంశంపై నేను దీన్ని రూపొందించానని తెలిపారు.


# మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి

## నటి కృతి సనన్ వెల్లడి

హీరోయిన్ కృతి సనన్ మరో ఘనత సాధించారు. 'ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నన్ని సౌకర్యాలు హీరోయిన్‌లకు ఉండవని ఆమె తెలిపారు. సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్దకార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం –టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలని కృతిసనన్ అభిప్రాయపడ్డారు. ఇక తన తల్లి గురించి కృతి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆమె ఎంతో కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చినట్లు– తెలిపారు. మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు ఆమె ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చిందఅని తెలిపారు. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాలని కృతి అన్నారు.



# పవన్ కళ్యాణ్ బర్త్‌డే స్పెషల్.. 'ఓజీ' నుంచి స్పెషల్ గ్లింప్స్ రిలీజ్




డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బర్త్‌డే సందర్భంగా ఆయన అభిమానులకు తీపికబురు అందింది. పవన్ నటిస్తున్న తాజా చిత్రం ఓజీ నుంచి బర్త్‌డే గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. "డియర్ ఓజీ.. నిన్ను కలవాలని.. నీతో మాట్లాడాలని.. నిన్ను చంపాలని ఎదురుచూస్తున్న నీ ఓమి".. అంటూ ఇమ్రాన్ హష్మి ఓజీ బర్త్‌డే విషెస్ చెప్పినట్లు గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమాకు రన్ రాజా రన్, సాహెూ చిత్రాలతో స్టార్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న సుజీత్ సైన్ దర్శకత్వం వహిస్తున్నాడు. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# మట్టి కుస్తీ'కి సీక్వెల్‌ను ప్రకటించిన విష్ణు విశాల్




తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'గట్ట కుస్తీ' (తెలుగులో మట్టి కుస్తీ) స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం 2022లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించారు మేకర్స్. కథానాయకుడు విష్ణు విశాల్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకి 'గట్ట కుస్తీ 2' అని పేరు పెట్టారు. దీనికి సంబంధించిన ఒక అనౌన్స్‌మెంట్ వీడియోను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది.'గట్ట కుస్తీ' సినిమాకు దర్శకత్వం వహించిన చెల్లా అయ్యావు ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతుండగా.. మొదటి భాగంలో నటించిన విష్ణు విశాల్, ఐశ్వర్య లక్ష్మీ ఈ సీక్వెల్‌లో కూడా ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే, కరుణాస్, మునీష్కాంత్, కాళీ వెంకట్ వంటి నటులు కూడా ఇందులో కొనసాగనున్నారు. విష్ణు విశాల్ తన సొంత నిర్మాణ సంస్థ 'విష్ణు విశాల్ స్టూడియోస్'తో పాటు 'వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్'తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492